ప్రేమ సందేశం
డాక్టర్ పాల్ కట్టుపల్లి
www.doctorpaul.org

# ఆత్మహత్యలు

1. అబీమెలెకు – గిద్యోను కుమారుడైన ఇతడు ఒక స్త్రీచే గాయపరచబడి "ఒక స్త్రీ అతని చంపెనని" ఎవరును అనుకొనకుండునట్లు తన ఆయుధములు మోయు బంటుచేత పొడిపించుకొని మరణించెను. న్యాయాధి. 9:54
2. సమ్సోను – మిక్కిలి బలవంతుడైన ఇతడు ఫిలిష్తీయుల చేతిలో అంధుడై దాగోను గుడిని పడగొట్టి తద్వారా అందులో చేరిన సుమారు 3000 మంది ఫిలిష్తీయులను చంపి, అతడునూ మరణించెను. న్యాయాధిపతులు 16:26-30
3. సౌలు – ఇతడు యుద్ధములో ఫిలిష్తీయుల చేతిలో ఓడిపోయి తనకు తానుగా కత్తిమీద పడి మరణించెను. 1 సమూయేలు 31:4
4. సౌలుయొక్క ఆయుధములు మోయువాడు – సౌలు మరణించెనని తెలిసికొనిన ఇతడునూ తన యజమానివలె కత్తిమీద పడి మరణించెను. 1 సమూ. 31:5

5. అహీతోపెలు – అబ్షాలోము తన సలహాను తృణీకరించెనని తెలుసుకొని ఇతడు ఉరిపోసికొని చనిపోయెను. 2 సమూయేలు 17:23

6. జిమ్రీ – తాను పరిపాలించుచున్న తిర్సా పట్టణము పట్టబడెనని జిమ్రీ తెలిసికొని, అతడునూ రాజనగరుకు పోయి తనతోకూడా రాజనగరును తగలబెట్టుకొని చనిపోయెను. 1 రాజులు 16:18

7. ఇస్కరియోతు యూదా – ప్రభువైన యేసుకు నమ్మకద్రోహము చేసిన తరువాత ఇతడు తనకుతానే దేవాలయములో ఉరిపెట్టుకొని మరణించెను. మత్తయి 27:5